بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ     نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ     وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 1

సంచిక 36

వార్షిక చందా 300/-రూ॥

వార పత్రిక

# బదర్

ఖాదియాన్

The Weekly BADAR Qadian TELUGU

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

10 నవంబర్ 2016,  09 సఫర్ 1438 హి.ఖ,   10 నభువ్వత్ 1395, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మువిునీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! (ఆమీన్)

**ఒకవేళ ఇతర ధర్మాలకు చెందిన వారు పోటీ పడి ఎవరి కొరకు పెద్ద పెద్ద నిదర్శనాలను బహిర్గతమొనర్చునని పరీక్షించదలచినచో దేవుని సాక్షిగా తెల్పునదేమనగా నేను  వారందరిపై ఆధిక్యతను సాధించెదను. ఈ పరీక్షలో నాతో తలపడుటకు ఎవరైన సిద్ధముగా ఉన్నారా?. ఇస్లాం ధర్మము సత్యమైనదని శత్రువులు  తెలుసుకోవాలనే ఉద్దేశముతోనే అతడు నాపై వేల నిదర్శనాలను బహిర్గతం చేసెను. నేను ఎలాంటి గౌరవమును ఆపాక్షించడం లేదు. ఎవరి కోసము నేను అవతరించబడినానో వారి గౌరమునే నేను ఆకాంక్షిస్తున్నాను.** **(ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం)**

9వ ప్రశ్న: సద్భావనతో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను విభేదించువారు, విభేదించినవారు అనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వంను వ్యతిరేకిస్తూ, ఏకేశ్వరోపాసనమునకు కట్టుబడి ఉంటు సత్కార్యములు చేస్తూ, దుష్కార్యముల నుండి దూరముండు వారిని గూర్చి ఏ అభిప్రాయమును కల్గి యుండాలి?.

సమాధానం: మానవుని సద్భావన గూర్చి అతని సౌఖ్యవంతమైన రోజులలో తెలియును. కావున ఇస్లాం ధర్మములో కాకుండా మరే ధర్మములో సౌఖ్యం లేనప్పుడు సద్భావన ఎలా నిరూపితమవును. ఉదా॥ క్రైస్తవ ధర్మమును చూసినచో కష్టాలకడలికి ఆహుతి అయిన ఒక మానవుడిని వారు బహిరంగము గానే  దైవంగా కొలుస్తున్నారు. ఆర్యసమాజం వారిని చూసినచో వారు తమ పరమేశ్వరుని గూర్చి ఎలాంటి ఆధారమును చూపించలేక పోయారు. ఎందుకనగా అతడు వారి దృష్టిలో  మానవ సృష్టి కర్తయే కాదు. ఒకవేళ మానవున్ని వారి పరమేశ్వరుడు సృష్టించినచో ప్రాణులు అతనిని గుర్తించే వారు. వాస్తవానికి వారి  ధర్మము దృష్ట్యా వారి దేవుడు మహిమలనే ప్రదర్శించడు. వేదములు అవతరించిన కాలంలో కూడ అతడు తన మహిమలను ప్రదర్శించలేదు. అందుకే మహిమల ఆధారముగా కూడ అతని నిదర్శనాన్ని చూపలేక పోవుచున్నారు. అన్నింటిని మించిన విచిత్రమేమనగా పరమేశ్వరుడి శక్తులుగా చెప్పుకునే ఆ మహిమలు  నేడు అతనిలో ఉన్నాయని ఖచ్చితముగా చెప్పుటకు సరైన ఆధారము కూడ వారి వద్ద లేవు. ఉదా॥ప్రళయ కాలపు రహస్యముల గూర్చిన అవగాహన, విన్నపాలను ఆలకించుట, వాటికి సమాధానమిచ్చుట, శక్తులను కల్గి యుండుట, కరుణను కల్గి యుండుట మొ॥నవి. ఈ విధముగా వారి పరమేశ్వరుడు కేవలం నామ మాత్రపు పరమేశ్వరుడిగానే ఉన్నాడు. క్రైస్తవుల స్థితి కూడ ఇలాగే ఉన్నది. వారి దేవుడు దైవవాణిల పరంపరను కూడ ముగించివేసెను. కావున ఇలాంటి దేవుళ్లపై లేదా పరమేశ్వరుడిపై విశ్వాసం పెంచుకున్నచో మానవునికి మనశ్శాంతి ఏ విధముగా లభిస్తుంది?. ఏ వ్యక్తికి తన దేవునిపై పూర్తి నమ్మకం ఉండదో అతడు తన దేవునిపై ఏ విధముగా సంపూర్ణ విశ్వాసంను కల్గియుండును?. ఏ విధముగా అన్యారాధన నుండి విముక్తి పొందగలడు?. అందుకే అల్లాహ్ తాలా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి  సత్యనిదర్శంలో ఎలాంటి లోపములు లేకుండా అవతరింపజేసేను. వారు (స) ఒక ప్రకాశిస్తున్న సూర్యుని వలే ఈ లోకమునకు వచ్చిరి. అన్ని కోణాలలో తన తేజస్సును విస్తరింపజేసిరి. కావున ఆ సత్యస్వభావ భానుడి నుండి ముఖము త్రిప్పుకొనువారి జీవితం ప్రమాదంలో ఉన్నది. దానిని మనము సదుద్దేశమని పేర్కొనలేము. ఒక కుష్టు రోగి, తన శరీరమునంతయు నాశనం చేసినా ఆ కుష్టు వ్యాదిని అది అసలు కుష్టు వ్యాదియే కాదు, నాకు ఎలాంటి వైద్యం  అవసరం లేదని అనగలడా?. ఒకవేళ అలా ప్రకటించుకున్నా కూడ మనము  అతనిని ప్రకటణను స్వీకరించుదుమా?. ఆ: ఒకవేళ ఒక వ్యక్తి తన జీవనోపాది కొరకు ప్రపంచమంతయు అన్వేషణ ప్రారంభించినట్లు సత్యధర్మ అన్వేషణకై సదుద్దేశముతో ప్రపంచమంతయు అన్వేషించుటకు ప్రయాణించినను చివరికి అతను ఇస్లాం సత్యత వరకు చేరనిచో ప్రళయ కాలం నాడు అతడు సమాధానంను దైవంనకు తెలుపును. కాని నేను నా జీవితంలో ఇలాంటి వ్యక్తిని ఏనాడు చూడలేదు. అందుకే విజ్ఞానం, వివేకం గల ఏ వ్యక్తి కూడ సమన్యాయమును దృష్టి యందుంచుకున్నచో ఇతర ఏ ధర్మమును  కూడ ఇస్లాంపై ప్రాధాన్యత కల్గినదని తెలుపలేడని నేను నిశ్చయముగా తెల్పుచున్నాను. మూర్ఖులు, తెలివి తక్కువ వారు మనోవాంఛలకు బానిసలైనందున కేవలం దైవాన్ని  ఒక్కడని విశ్వసించినచో  సరిపోవునని, అతని ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించకున్నను ఏమియు కాదని భావించుకొందురు. కాని గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా దైవప్రవక్తలు ఏకేశ్వరోపాసానంనకు  తల్లి లాంటి వారు. వారి  ద్వారనే ఏకేశ్వరోపాసానం కొనసాగుతుంది, వారి వలనే దైవ ఉనికి ఆనవాళ్ళు బహిర్గతమగును. దైవం కన్న మిన్నగా ప్రవక్తల సత్యనిదర్శనమును ఎవరు గుర్తించగలరు?. అందుకే దైవం తన ప్రవక్త సత్యతను నిరూపించుటకై అనేక  నిదర్శనాలతో భూమాకాశ్యములను నింపినాడు. నేడు కూడ ఆ దైవమే ఈ భవదీయుడిని అవతరింపజేసి ఆ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఘనతను నిరూపించుటకు వర్షం వలే వర్షించు వేల  నిదర్శనాలను బహిర్గత మొనర్చెను. అలాంటి పరిస్థితిలో వారి (స) సత్య నిదర్శనములో మరెక్కడ లోపములు గలవు. ఏ వ్యక్తి అయితే వ్యతిరేకించుటలో ముందుకు వస్తున్నాడో ఆ వ్యక్తి స్వీకరించు లక్ష్యముతో ఎందుకు అన్వేషణ జరుపడం లేదు. చీకటిలో కనిపించేవి వెలుగులో  ఎందుకు కనిపించడం లేదు. వాస్తవానికి తిరస్కరించు మార్గాల కన్నా స్వీకరించు మార్గాలే సులువుగా ఉండును.  ఒక అవివేకుడిని, ఒక మనోవైకల్యుడి విషయంను దైవంనకే వదిలి వేయవలెను.అలాంటి వారిని గూర్చి మనము చర్చించుకోకూడదు. వైకల్యము లేదా మరో లోపము వలన  వారు బాల్యంలో మృత్యువాత పడిన వారిక్రింద లెక్కించబడుదురు, కాని ఒక దుస్సహాసుడు నేను సదుద్దేశముతోనే తిరస్కరిస్తున్నానని  ఎలాంటి సాకును చూపలేడు. అతడు ఏకేశ్వరోపాసాన అంశంను అర్థము చేసుకోగలడా? లేదా? అని ముందు అతని స్థితిగతులను  అధ్యాయనం చేయాలి. ఒకవేళ అతడు అర్థం చేసుకోగల స్థితిలో ఉండి కూడ కావాలనే వ్యతిరేకిస్తున్నచో అతడు ఎలా శిక్ష నుండి బయటపడును. ఒకవేళ ఎవరైన సూర్యుని కాంతి చూస్తూ కూడ ఇది పగలు కాదు రాత్రి అని వాదించినచో అతడిని జనులు ఎలా వదిలివేయుదురు. అదే విధముగా ఎవరైతే  ఇస్లాం సత్యతకై చూపబడిన ఆధారాలను ఖండించకుండా కేవలం అతి తెలివిని ప్రదర్శిస్తూ వాగ్వివాదం చేయువారిని అమయాకులని ఎలా నిర్ధారించగలము. ఇస్లాం సజీవ ధర్మము.  జీవాధారము, నిర్జీవమును గుర్తించు వ్యక్తులు ఎందుకని ఇస్లాంను వీడి నిర్జీవ ధర్మమును స్వీకరించెదరు. అల్లాహ్ తాలా నేడు కూడ ఇస్లాం సత్యతకై ఎన్నో గొప్ప గొప్ప నిదర్శనములను బహిర్గతమొనర్చెను. ఈ విషయంలో నేను స్వీయానుభూతిని గలవాడను.  ఎవరికి సృష్టికి చెందిన గోప్య విషయాలు అందించబడును?, ఎవరి దుఆలను స్వీకరించబడును?, ఎవరికి సహకరించును?, ఎవరి కొరకు పెద్ద పెద్ద నిదర్శనాలను బహిర్గతమొనర్చునని ఒకవేళ ఇతర ధర్మాలకు చెందిన వారు పోటీ పడి పరీక్షించదలచినచో దేవుని సాక్షిగా తెల్పునదేమనగా నేను  వారందరిపై ఆధిక్యతను సాధించెదను. ఈ పరీక్షలో నాతో తలపడుటకు ఎవరైన సిద్ధముగా ఉన్నారా?. ఇస్లాం ధర్మము సత్యమైనదని శత్రువులు తెలుసుకోవాలనే ఉద్దేశముతోనే అతడు నాపై వేల నిదర్శనాలను బహిర్గతం చేసెను. నేను ఎలాంటి గౌరవమును ఆపాక్షించడం లేదు. ఎవరి కోసము నేను అవతరించబడినానో వారి గౌరమునే నేను ఆకాంక్షిస్తున్నాను. ఫలాన ఫలాన భవిష్యవాణులు పూర్తి కాలేదని కొందరు మూర్ఖులు వాదిస్తుంటారు. ఒకటి రెండు భవిష్యవాణులు పూర్తి కాలేదని వారి అవివేకం వలన  ప్రచారం చేస్తుంటారు. గత ప్రవక్తల కాలంలో కూడ కొందరు దుష్టులు ఈ విధమైన ప్రచారాలే చేసేవారు. ఈ విధముగా వారు ఆ సూర్యసంపన్నుడిపై నిందవేయాలని చూస్తారు. అంతేగాకా  అసత్యం, కల్పితాలతో కొన్ని విషయాలను క్రోడీకరించి ప్రజలను మోసము చేయాలని చూస్తుంటారు. వారికి దైవ సాంప్రదాయ పద్దతిని గూర్చి తెలియదు, వారికి  దైవ గ్రంథములో గల బోధనలను గూర్చిన అవగాహన కూడ లేదు, వారికే కాదు అధికులకు దైవగ్రంథాల విజ్ఞానంను గూర్చిన అవగాహన లేదు. కేవలం దుశ్చర్యల వలనే అలా మాట్లాడుతుంటారు. వారి దృష్టిలో హజ్రత్ యూనుస్ అలైహిస్సలాం కూడ అసత్యవంతుడే, వారు చేసిన భవిష్యవాణి కూడ పూర్తి కాలేదని వాదించుచుందురు. కాని షరతులతో కూడిన ఆ రెండు భవిష్యవాణులు అనగా అబ్దుల్లా ఆథమ్, అహ్మద్ భేగ్ అల్లుడిని గూర్చి చేసిన భవిష్యవాణి పూర్తి అయినను  అవి పూర్తి కాలేదని ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి అవి పూర్తి అయినాయి. షరతులు ఉన్నందున ఆలస్యంగా పూర్తి అయినాయి. అంతేగాకా షరతులతో కూడిన భవిష్యవాణులు ముందు తెల్పినట్లు గానే పూర్తి కాజాలవని ప్రజలకు తెలియదు. ఈ విషయమును గూర్చి గత ప్రవక్తలందరు ఏకాభిప్రాయమును  కల్గి యున్నారు. ఈ విషయమును గూర్చి నేను అధికముగా వ్రాయదల్చుకోలేదు. ఎందుకనగా నేను ఈ విషయమును గూర్చి నా అనేక పుస్తకాలలో వ్రాసినాను.  ఆథమ్ మరియు అహ్మద్ భేగ్ ఇరువురు భవిష్యవాణి ప్రకారం మరణించెను. కాని నేడు అతని అల్లుడిని గూర్చిన భవిష్యవాణి పూర్తి కాలేదని ప్రచారం చేయుచున్నారు. ఈ విషయంలో దైవ సాంప్రధాయమును వారు మర్చిపోతున్నారు. ఒకవేళ సిగ్గు, బిడియం, న్యాయ బద్ధత ఉన్నచో వారు రెండు భాగాలను కేటాయించి, ఒకభాగంలో పూర్తి కాని భవిష్యవాణులను, మరో భాగంలో పూర్తి అయిన భవిష్యవాణులను వ్రాసి చూసినచో అప్పుడు వారికి తెలుస్తుంది, వారు స్వచ్ఛమైన ఒక నది ముందు కేవలం వారి దృష్టిలో స్వచ్ఛమైనది కాదు అనే ఒక నీటి చుక్కను మాత్రమే ప్రవేశపెట్టుదురు.

( రూహాని ఖజాయిన్  సంపుటి 22, హఖీ ఖతుల్ వహి పుట 180-182)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## సంపాదకీయం:-

అల్లాహ్ తాలా అందమైన, ఆకర్షణీయమైన లక్షణములను ఏ వ్యక్తి అయిన అనుగ్రహ రూపంలో వీక్షించినచో అతని విశ్వాసం అత్యున్నత పటిష్ట స్థాయికి చేరుకొనును. మరియు అయస్కాంతం వైపు ఇనుము ఆకర్షితమైనట్లు అతను కూడ అల్లాహ్ వైపు ఆకర్షితమగును. అల్లాహ్‌పై అతని అభిమానం, విశ్వాసం వృద్ధి చెందుతు చాలా పటిష్టమగును. ఎందుకనగా అల్లాహ్‌తోనే అతని జీవన పరమార్ధం ముడిబడి యున్నదను విషయంను అతను పరీక్షించి తెలుసుకొనును. ఫలితంగా అల్లాహ్‌పైనే అతని నమ్మకం పటిష్టమవుతుంది. అందుకే అతను ఎలాంటి కృతిమాన్ని ప్రదర్శించకుండ, మరియు కల్పితాలు చూపకుండ సహజంగానే అల్లాహ్ వైపునకు పరుగెత్తును. మరియు అల్లాహ్ సహాయమునకు అనుక్షణం అర్హుడిగా భావించుకొనును. మరియు అల్లాహ్ పరిపూర్ణ లక్షణాలపై గల అవగాహన అతన్ని విజేయున్ని చేస్తుందనే నమ్మకంను చేకూర్చుతుంది. ఎందుకనగా అల్లాహ్ దయానుగ్రహములు మరియు సామర్ధ్యములను అనేక ఉదాహరణల రూపంలో అతను తన కళ్ళతో వీక్షించియుంటాడు. ఫలితంగా అతని దుఆలు విశ్వాసం మరియు నమ్మకపు చెలిమల నుండి వెలువడుతాయి. మరియు అతని ఒడంబడిక ధైర్యవంతమైన, పటిష్టమైన దృఢత్వంను కల్గియుంటుంది. చివరికి చూస్తుండగానే దైవానుగ్రహ విశ్వసనీయమైన కాంతి అధిక ప్రేరణతో అతనిలో లీనమవుతుంది. తద్వారా అతని వ్యక్తిత్వం పూర్తిగా అంతరించిపోతుంది. అత్యంత శక్తి వంతమైన, ఘనతగల దైవాన్ని అనుక్షణం స్మరించుకోవడం వలన, అతని హృదయం అల్లాహ్ గృహంగా మారుతుంది. ఏ విధంగానైతే మానవుని ఆత్మ అతను సజీవంగా ఉన్నంత వరకు అతని నుండి వేరు కాజాలదో, అదేవిధంగా శక్తి వంతుడైన, పరాక్రమవంతుడైన అల్లాహ్ నుండి అతని శరీరంలోనికి ప్రవేశించిన నమ్మకం ఏనాడు అతని నుండి దూరం కాజాలదు. అంతేగాకా అనుక్షణం ఒక పవిత్ర ఆత్మ అతనిలో ప్రోత్సాహన్ని నింపుతుంది. ఆ పవిత్ర ఆత్మ భోదనల వలనే అతను సంభాషించును మరియు సత్యాలు, వాస్తవాలు అతని నుండి వెలువడును. మరియు క్రౌర్యమంతుడు, శూరవంతుడి ఘనత గల గూఢారం అతని మదిలో అనుక్షణం ఉండును. మరియు ప్రేమ, సత్య, విశ్వాస అభిరుచి అనుక్షణం నీరులా అతనిలో ప్రవహించును. ఆ నీటిసాగు వలన అతని అవయవాలన్ని జలమయమైనట్లు కన్పించును. వారి కన్నులలో ఒక క్రొత్త ఆనందము ప్రత్యక్షమగును. నుదిటిపై వేరుగా ఒక కాంతి జల ప్రవాహంల ఉరకలేస్తున్నట్టు కనువిందు చేయును. అంతేగాక వారి ముఖంపై దైవ ప్రేమపు వర్షము వర్షించుచున్నట్లు భావప్రాప్తి కల్గును. మరియు నాలుక కూడ ఆ కాంతితో పూర్తిగా తన్మయం చెందును. ఒక విధముగా చెప్పదలచినచో వసంత ఋతువుకు ముందు వర్షించిన మేఘాల వలన చెట్ల కొమ్మలు, ఆకులు, పువ్వులు, కాయల మృధుత్వం హృదయానికి ఆహ్లాదం చేకూర్చిన విధముగా శరీర అవయవాలన్ని ఉల్లాసభరితంగా కనువిందు చేయును. కాని ఏ వ్యక్తి శరీరంలో ఇలాంటి ఆత్మ ప్రవేశించదో మరియు అతనికి ఇంతటి వికాసం లభించనిచో అతని శరీరమంతయు నిర్జీవమైనదిగా భావించబడును. మరియు విశ్వాస చెలిమ నుండి వెలువడు కాంతి, వికసింపజేయని ఆ నిర్జీవ హృదయానికి ఏ కలం కూడ వర్ణించలేని ఆ వికాసం, మృదుత్వం, ఆహ్లాదం లభించకపోగా అతని శరీరం నుండి ఒక రకమైన దుర్వాసన వచ్చును. కాని ఏ వ్యక్తికి ఈ కాంతినివ్వబడునో, మరియు ఎవరి మదిలో ఈ చెలిమ ప్రవహించునో అతనిలోని ఒక చిహ్నం ఏమనగా ఎల్లప్పుడు అతని హృదయానికి అన్ని విషయాలలో, ప్రతి మాటలో, ప్రతి పనిలో దైవము నుండి సహాయం పొందవలెనను కోరిక కల్గును. అందులోనే అతనికి మనోరంజకం, ప్రశాంతత లభించును. ఇవి లేకుండ అతను జీవించలేడు. మరియు దైవ శక్తిని పొందుటకు దైవగ్రంధములో నిర్ధేశించిన పదాలు పాప విమోచనకు ప్రసిద్ది చెందినవి.

పాప విమోచన అసలు అర్ధం ఏమనగా మానవ లోపాలు బహిర్గతం కాకుండ, మరియు మానవ స్వభావంనకు దైవమే తన శక్తితో సహకరిస్తు, తన ఆశ్రయ, ప్రోత్సాహ భాందవ్యంలో చేర్చుకొనుటకు విజ్ఞాపణ చేసుకోవడం. ఈ పదమును కప్పిపుచ్చడమనే అర్ధం నిచ్చు “ఘఫర” అను పదం నుండి తీసుకోబడినది. కావున దీని అర్ధం ఏమనగా అల్లాహ్ తాలా తన శక్తితో పాపవిమోచనం కోరుకునే వ్యక్తి మనస్థత్వ బలహీనతలను కప్పిపుచ్చడం. కాని ఈ అర్ధంమే కాకుండ సాధారణ వ్యక్తుల కొరకు దీని అర్ధంను విశాలం చేయడమైనది. తద్వారా దాని అర్ధం ఈ విధంగా మారును, అది ఏమనగా చేసిన పాపములను కూడ అల్లాహ్ తాలా కప్పిపుచ్చును. కాని పైన పేర్కొనినట్లుగా అనగా అల్లాహ్ తాలా తన శక్తితో పాపవిమోచనం కోరుకునే వ్యక్తి మనస్థత్వ బలహీనతలను కప్పిపుచ్చడం. మరియు తన శక్తితో శక్తిని ప్రసాదించడం, తన విజ్ఞానంతో విజ్ఞానాన్ని ప్రసాదించడం, తన కాంతితో వెలుగును ప్రసాదించడమే వాస్తవానికి సరైన అర్ధం. ఎందుకనగా అల్లాహ్ తాలా మానవున్ని సృష్టించి అతన్ని వదిలివేయలేదు. పైగా అతను మానవుని సృష్టికర్త, మానవుని అంతర్గత, బహిర్గతల సామర్ధ్యములను కూడ సృష్టించువాడు. మరియు అదే విధముగా అతను మానవుని క్రియాశీలుడు, అనగా అతను దేనిని తయారు చేసెనో దానిని తన ఆధారముతో రక్షించుకొనును. అందుకే అల్లాహ్ నామము కూడ “ఖయ్యూము” అనగా తన ఆధారంగా ప్రాణకోటిని శాశ్వతంగా కాపాడుకొను వాడు, కావున ఏ విధంగానైతే దైవసృష్టి వలన మానవులు జన్మించారో, అదేవిధంగా మానవులు కూడ దైవక్రియాత్మకత ఆధారంగా తమ రూపురేఖలను చెదిరిపోకుండ తప్పనిసరిగా కాపాడుకో వలెను. ఎందుకనగా సృష్టికర్త అయిన అల్లాహ్ తన రూపురేఖల ప్రకారం మానవున్ని సృష్టించి, మానవజాతికి ఉపకారం చేసెను. కావున దేవుని యొక్క క్రియాత్మకత లక్షణపు అవసరమేమనగా అల్లాహ్ తన రెండు చేతులతో శిల్పించిన ఆ పవిత్రమైన రూపమును చెదిరిపోకుండ, మలినం కాకుండ కాపాడుకోవడం కూడ తప్పనిసరి. అందుకోసమే విమోచన ప్రక్రియ ద్వారా అల్లాహ్ క్రియాత్మకతలోని క్రియాత్మను సాధించు విజ్ఞానంను మానవునికి అందించడమైనది. అందువలనే ఒకవేళ ప్రపంచంలో పాపములు లేకున్నను విమోచన ప్రక్రియ తప్పక ఉండును. వాస్తవానికి విమోచన ప్రక్రియ ఎందుకనగా సృష్టికర్త అయిన అల్లాహ్ మానవ జీవనాన్ని నిర్మాణం చేసినందున, ఆ నిర్మాణం నేలమట్టం కాకూడదని, ఎల్లప్పుడు ధృడంగా ఉండవలెనని, ఆ నిర్మాణం దైవ ఆధారం లేకుండ నిలువదు కావున, మానవునికి ఈ ప్రక్రియ సహజంగా అవసరం. అందుకొరకే విమోచన ప్రక్రియను సూచించడమైనది. దీనిని గూర్చియే పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధంగా తెల్పబడినది. اَللّٰهُ لَاۤ اِلٰهَ اِلَّا هُوَ اَلْحَیُّ الْقَیُّوْمُ (అల్ బఖరహ్;256) అనగా అల్లాహ్ ! అతనే ఆరాధనకు అర్హుడు, ఎందుకనగా అతడే జీవమును ప్రసాధించును. మరియు అతని ఆధరణతోనే మానవుడు జీవనంను కొనసాగించును. అనగా మానవుని జననం ఒక సృష్టికర్తను కోరుకుంటుంది. అనగా ఒక సృష్టి కర్త జీవంను ప్రసాధించినచో, ఒక క్రియాశీలుడు అతను వికృతరూపం దాల్చకుండ కాపాడును. కావున ఆ అల్లాహ్‌యే సృష్టికర్త, మరియు క్రియాశీలుడు కూడ. ఎప్పుడైతే మానవుడు రూపం దాల్చుకొనెనో అప్పుడే సృష్టికర్త కార్యం పూర్తిగావింపబడినది. కాని క్రియాశీలతుని కార్యం ఎల్లప్పుడు కొనసాగును. అందుకొరకే విమోచన ప్రక్రియ శాశ్వితంగా అవసరమగును. ఏది ఏమైనప్పటికి అల్లాహ్ లక్షణములన్నింటిలో ఒక్కొక్క ఔదార్యం గలదు. కావున క్రియాత్మక లక్షణం నుండి ఔదార్యంను పొందుట కొరకే విమోచన ప్రక్రియ గలదని, ఆ ప్రక్రియను ఎల్లప్పుడు కొనసాగించవలెనని సూరహ్ ఫాతిహాలోని "اِیَّاکَ نَعْبُدُ وَاِیَّاکَ نَسْتَعِیْنُ" అను సూక్తి సూచించు చున్నది. అనగా మేము నిన్నే ఆరాధించెదము, మరియు నీ సంరక్షణ, క్రియాత్మక లక్షణముల నుండి నీ సహాయమునే ఆర్జించెదము. అంతేగాకా మా బలహీనతలు బహిర్గతమై, మమ్ము నీ ఆరాధనలు నుండి దూరము చేయు మా తడబాటుల నుండి మమ్ము రక్షించుము.

ఈ భాష్యము సారంశమేమనగా విమోచన ప్రక్రియను కేవలం ఏదైన హక్కును కోల్పోయినప్పుడు మాత్రమే కాకుండ, ఏ హక్కును కూడ కోల్పోకూడదనే కోరికతో మరియు మానవ నైజం స్వయంగా తన బలహీనతలను చూసుకొని అల్లాహ్ నుండి సామార్థ్యములను ఆశించుట కొరకు కొనసాగించ వలెయును. ఏ విధముగానైతే తల్లి పాల కొరకు పసికందు వెతనపడునో. (అస్మతుల్ అన్బియా అలైహిముస్సలాం, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 669-673)

---

**122 వ వార్షిక సభ ఖాదియాన్ (ప్రారంభించి 125 సంవత్సరములు)**

**26, 27, 28 డిసెంబర్ 2016 తేదీలలో జరుగును. ఇన్షాఅల్లాహ్**

122 వ వార్షిక సభ ఖాదియాన్ కొరకు 26, 27, 28 డిసెంబర్ 2016 సోమవారము, మంగళవారము, బుధవారములను సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఆమోదించిరి. కనుక ఇప్పటి నుండే జమాఅత్ సభ్యులు ఈ శుభకరమైన సభలో పాల్గొనుటకు సంకల్పించి దుఆలతో సన్నాహాలు మొదలుపెట్టగలరు. ఈ దైవ సభతో సంపూర్ణ రీతిలో ప్రయోజనము పొందు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనందరికి కల్పించుగాక! ఈ సభ శుభప్రదము, విజయవంతమగుటకు సత్య స్వభావికులు మార్గదర్శనము పొందుటకు కారణమగుటకు ప్రార్థనలు కొనసాగించగలరు. జజాకుముల్లాహ్.

*(నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్య ఖాదియాన్)*

## జుమా ప్రసంగము

అల్లాహ్ తాలా కృపానుసారం నేటి నుండి జల్సా సాలాన కెనడా ప్రారంభమవుచున్నది. అల్లాహ్ తాలా అనుగ్రహముతో ప్రపంచ దేశాలు ప్రతి సంవత్సరము తమ తమ బహిరంగ వార్షిక సభలను నిర్వహించు కొనుచున్నవి. ఇందుకు గల కారణం, అల్లాహ్ తాలా ఆదేశానుసారం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ బహిరంగ వార్షిక సభలను జారి చేసిరి.

నేడు ఖాదియాన్‌లో జరుగు వార్షిక సభలలో ప్రపంచ అహ్మదీయులు అధిక సంఖ్యలో పాల్గొనుట అనునది అసాధ్యము. అదే విధముగా ఖలీఫా ఉన్న దేశంలోని వార్షిక సభలలో కూడ ప్రపంచ అహ్మదీయులు అధిక సంఖ్యలో పాల్గొనడం అసాధ్యమే అగును. ప్రపంచములో అహ్మదియ్య జమాఅత్ వృద్ధి చెందుచున్న విధానం మరియు అభివృద్ధిని వీక్షించిననచో ప్రతి దేశములో ఆయా దేశ పరిస్థితులకు, జమాఅత్‌లకు అనుగుణంగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిర్వహించినట్లుగా వార్షిక సభలను నిర్వహించుకోవడమే ఉత్తమముగా కనిపిస్తుంది. తమ స్థితిగతులలో మార్పు చేకూర్చుకొనుటకై, తమను తాము సంస్కరించు కొనుటకై సంవత్సరములో ఒక్కసారి అయినా అహ్మదీయులు ఏకం కావలెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచించిరి.

నేడు కెనడా జమాఅత్ 50 వసంతాలు పూర్తి అయిన వేడుకలను నిర్వహించుకొనుచున్నది. ఈ 50 సంవత్సరముల వేడుకను ఆధారము చేసుకొని ఈ సంవత్సర మంతయు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున మరియు ఈ సంవత్సరము నిర్వహించే వార్షిక సభ స్థాయి కూడ పెద్ద ఎత్తులో ఉంటున్నందున వాటిలో తప్పకుండా పాల్గొని ఆయా కార్యక్రమాలను, సభలను విజయవంతం చేయుటకు ఈ దేశ జమాఅత్ అధ్యక్షుల వారు నన్ను ప్రత్యేకంగా అహ్వానించిరి. నేను ముందుగానే తెల్పినట్లు వర్తమాన ఖలీఫా పాల్గొను వార్షిక సభలో అహ్మదీయులు అధిక సంఖ్యలో పాల్గొనుటకు ఉత్సాహం చూపుదురు. ఇందుమూలంగానే ప్రపంచ దేశాల నుండి అధిక సంఖ్యలో అహ్మదీయులు ఈ సభలో పాల్గొనుటకు వచ్చినారు, ఇంకా కూడ వస్తున్నారు.

కేవలం బైఅత్‌పై మాత్రమే ఆధారపడకుము. దాని వాస్తవము వరకు చేరనంత వరకు మోక్షము లభించదని గుర్తుంచుకొనుమని నేను అనేక సార్లు జమాఅత్‌కు సూచించాను. పొట్టుపై సంతృప్తి చెందు వ్యక్తి లోపలి ఫలమును పొందలేడు. భక్తుడు స్వయముగా ఆచరించనిచో గురువు సత్కార్యము అతనికి ఎలాంటి ప్రయోజనమును కల్గించదు.

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 07 అక్టోబర్ 2016 ( 07 ఇకా 1395 హి.ష) తేదీన కెనడాలో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ. اَلرَّحْمٰنِ الرَّحِيمِ. مٰلِكِ يَوْمِ الدِّينِ.

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ.

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ.

అల్లాహ్ తాలా కృపానుసారం నేటి నుండి జల్సా సాలాన కెనడా ప్రారంభమవుచున్నది. అల్లాహ్ తాలా అనుగ్రహముతో ప్రపంచ దేశాలు ప్రతి సంవత్సరము తమ తమ బహిరంగ వార్షిక సభలను నిర్వహించు కొనుచున్నవి. ఇందుకు గల కారణం, అల్లాహ్ తాలా ఆదేశానుసారం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ బహిరంగ వార్షిక సభలను జారి చేసిరి.

(సేకరణ: ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి5, పుట 611)

మరల ఇట్లనిరి, సంవత్సరములో మూడు రోజులు ఖాదియాన్‌లో ఏకం కమ్ము, మనము ఏదేని జాతరను ఏర్పాటు చేయవలెననే ఉద్దేశముతో లేదా ఆటల పోటీలు నిర్వహించుకునేందుకు మరేదేని ప్రాపంచిక లక్ష్య సాధనకై ఏకం కాకుము. కేవలం తమ ఆధ్యాత్మిక విజ్ఞానంలో పరిణితి చెందుటకు, అధిక విషయాలను అవగాహన చేసుకొనుటకు మరియు తమ విజ్ఞతను పెంపొందించు కొనుటకు ఏకం కమ్ము.

(సేకరణ: ఆస్మాని ఫైస్లా, రూహాని ఖజాయిన్, సంపుటి 4, పుట 351-352)

విజ్ఞత అనగా నేమి?. ఏదేని వస్తువును గూర్చి తెలుసుకోవడం, ఆ వస్తువు యొక్క పూర్తి వివరాలను కనుగొనడంనే విజ్ఞత అంటారు. వారు (అ) ఏ విజ్ఞతలో వృద్ధి చెందాలని భావించిరి. కేవలం క్రింది స్థాయిలో విజ్ఞతను తెలుసుకొనుటకు మనము కలిమా **లా ఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మద్ రసూలుల్లాహ్** పఠించాలని వారు భావించేవారు కాదు. ఇస్లాంను స్వీకరించిన పిదప విశ్వాసంలో ప్రగతి చెందవలెనని వారు భావించసాగిరి. వారు(అ) మరల ఇట్లనిరి, **లా ఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మద్ రసూలుల్లాహ్‌ను** పఠిస్తూ దైవ వాస్తవికత ఏమిటి?, అది మన నుండి ఏమి ఆశిస్తున్నది?. అల్లాహ్ తాలా హక్కులు ఏమిటి?, వాటిని మనము ఏవిధముగా నెరవేర్చగలము?, అల్లాహ్ తాలా ఆదేశాలను ఏ విధముగా అర్థము చేసుకోవాలి? వాటిని ఏ విధముగా అనుసరించాలి?అని మనము అన్వేషించవలెను. మనము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తాలా ప్రవక్తగా, సర్వోన్నత ప్రవక్తగా విశ్వసించాము. కావున వారి ఆదేశాలను, వారి సాంప్రదాయాన్ని అర్థం చేసుకొంటూ, వాటిని అనుసరించే మార్గాలను అన్వేషించవలెను.

(సేకరణ: మల్ఫూజాత్ సంపుటి 3, పుట 83. ప్రచురణ 1985, లండన్)

వారి (స) జీవన విధానము ఏమిటి?, అందుకు తగిన విజ్ఞానం మనకు ఏ విధముగా లభిస్తుంది?. ఆ విజ్ఞతను తెలుసుకొనుటకు హజ్రత్ ఆయిషా (ర) గారి ఉల్లేఖనం మన ప్రశ్నలన్నింటికి సమాధానంగా నిలుచును. వారు (ర) ఒక వ్యక్తి ప్రశ్నకు సమాధానంగా ఈ ఉల్లేఖనంను ప్రవచించిరి. ఒక వ్యక్తి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవన విధానంను గూర్చి, వారి నడవడికను గూర్చి హజ్రత్ ఆయిషా (ర) గారిని ప్రశ్నించగా, మీరు పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠనం చేయడం లేదా?. పవిత్ర ఖుర్‌ఆన్ బోధనానుసారమే వారి (స) జీవనం కొనసాగేది. ప్రతి నడవడికలో ఆయా బోధనల వివరణ కనిపించేది.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 144-145, ఉల్లేఖనం హజ్రత్ ఆయిషా (ర)హదీస్ నెం 25108)

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవన విధాన విజ్ఞతను విశ్వాసులు తెలుసుకో దలచినచో వారు పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను పఠిస్తూ, వాటిని అర్థం చేసుకొనుటకు ప్రయత్నించవలెను. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి, ఆధ్యాత్మికతలో ప్రగతి చెందుటయే సభ ముఖ్య ఉద్దేశము. విజ్ఞత లభించిన పిదప కేవలం ఆనందము పొందుట వరకే ఆ విజ్ఞానము పరిమితము కాకూడదు. దీనిని ఆధ్యాత్మికత, ఆచరణలో ప్రగతి చెందుటకు ఉపయేగించవలెను. ఆధ్యాత్మికతలో అభివృద్ధి చెందనిచో సభలో పాల్గొనుట వ్యర్థమగును. వారు (అ) మరల ఇట్లు తెల్పిరి, సభ మరో ప్రయోజనము ఏమిటనగా ఇందులో పాల్గొను వారందరు ప్రాపంచీకుల వలే తాత్కలిక సంబంధమును ఏర్పర్చుకోకుండా, పరస్పరం పరిచయంను పెంచుకొంటూ ప్రతి అహ్మది

మరొక అహ్మదితో సోదర భావములో ప్రగతి చెందవలెను. ఏ విషయము కూడ ఈ బంధమును విడదీయరానట్లుగా, తెంపకుండునట్లుగా గట్టిగా, దృఢముగా ఉండవలెను.

(సేకరణ: ఆస్మాని ఫైస్లా, రూహాని ఖజాయిన్ సంపుటి 4, పుట 352)

మరల వారు ఇట్లు తెల్పిరి; దైవభీతిలో వృద్ధి చెందుము. (సేకరణ, షహాదతుల్ ఖుర్ఆన్, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 394)

ఇది సభ ఉద్దేశములలో ముఖ్యమైనది. ఇది లేనిచో ఒక విశ్వాసి నిజమైన విశ్వాసిగా గుర్తించబడడు. నేర్చుకున్న విద్య, సాధించుకున్న ఆధ్యాత్మిక ప్రామాణికమును అల్లాహ్ మరియు అతని ప్రవక్తతో ఏర్పర్చుకున్న అనుబంధమును, తద్వారా ఏర్పడిన అందమును శాశ్వతముగా మార్చుకొని, దానిపై క్రమ క్రమముగా ఆచరిస్తూ ఆ ఆచరణను తమ జీవిత భాగముగా మల్చుకోవడమునే దైవభీతి అందురు.

ఈ విషయాలను అహ్మదీయులలో కల్పించుటకై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ సభలను ప్రారంభించిరి. ఈ లక్ష్య సాధన కొరకే ప్రతి సంవత్సరము అహ్మదీయులు ఖాదియాన్‌లో ఏకం కావలెనని వారు (అ) సూచించిరి. అంతేగాకా వారు (అ) స్వయంగా ఆయా సభలలో పాల్గొని, ఉపదేశించేవారు, అహ్మదీయులను సంస్కరించేవారు, వారి ఆధ్యాత్మిక దాహమును తీర్చేవారు. వారు (అ) పరమపదించిన తరువాత ఆ కార్యములు వారు (అ) కొనసాగించబడినట్లు కొనసాగించబడవు. అవతారుల ఉనికి ఆయా కార్యక్రమాలకే ప్రత్యేకమై ఉండును. అల్లాహ్ తాలా వాగ్దానములను అనుసరించి, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణుల ప్రకారం, వారి (స) ప్రియ శిష్యుడిగా ధర్మ పునరుద్ధరణ కొరకై అవతరించబడిన వారికి ఒక ప్రత్యేక స్థానముండును. అయిన కూడ వారు(అ) దైవానుగ్రహముతో దైవం నుండి విజ్ఞానమును పొంది తమ తరువాత రెండవ అద్వితీయ శక్తి పరంపర ఆవిర్భవించునని, ఆ పరంపరయే ఖిలాఫత్ వ్యవస్థ అని భవిష్యవాణి చేసిరి. కావున వారి భవిష్యవాణి ప్రకారమే ఆ పరంపర కొనసాగుచుండెను. అంతేగాకా అహ్మదియ్య ఖిలాఫత్ వ్యవస్థ నామముతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కార్యసిద్ధిని పరిపూర్ణము చేయుచున్నది. ఈ సభల నిర్వాహణ కూడ అందులో ఒక భాగమే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తదనంతరం ఖిలాఫత్ వ్యవస్థ ప్రారంభమైన నాటి నుండి సుమారు 40 సంవత్సరాల వరకు ఖాదియాన్‌లో ఈ సభలు ఖలీఫాల ఆధ్వర్యంలో కొనసాగినవి. అ తరువాత కాలంలో ఖిలాఫత్ పాకిస్తాన్‌కు వెళ్ళినప్పుడు రబ్వాలో ఈ సభల నిర్వాహన ప్రారంభించిరి. దానికి తోడుగా ప్రపంచ దేశాలలో జమాఅత్ కూడ అభివృద్ధి చెందుతూ ఉండడం వలన ఆయా దేశాలలో కూడ వీటి నిర్వాహన ప్రారంభించిరి. మొత్తానికి ఖిలాఫత్ ఖాదియాన్ నుండి రబ్వాకు వెళ్లక ముందే ఇతర దేశాలలో జమాఅత్ మిషన్ హౌజ్‌లు నెలకొన్నవి. ప్రత్యేకించి ఆఫ్రికా ఖండంలో చాలా పెద్ద ఎత్తున పటిష్టమైన జమాఅత్‌లు ఏర్పడినవి. అయిన కూడ ప్రతి రోజు, ప్రతి నెల, ప్రతి సంవత్సరము ప్రపంచ దేశాలలోని జమాఅత్ పటిష్టతకు తగిన కార్యకలాపాలు కొనసాగుతూనే ఉండేవి. జమాఅత్ యొక్క ఈ అభివృద్ధిని శత్రువులు జీర్ణించుకోలేక అహ్మదీయులకు వ్యతిరేకముగా దౌర్జన్యములను కొనసాగించుటకు పాకిస్తాన్ ప్రభుత్వం ద్వారా ఒక చట్టాన్ని రూపొందింప జేసిరి, ఫలితముగా అక్కడి నుండి కూడ ఖలీఫాకు మరోచోటుకు వెళ్లవలసి వచ్చినది. అంతేగాకా అహ్మదీయులకు కూడ అధిక సంఖ్యలో పాకిస్తాన్ నుండి ఇతర దేశాలకు వలస వెళ్ళవలసిన పరిస్థితులు ఏర్పడినాయి. నాలుగవ ఖలీఫా గారు లండన్‌కు చేరుకున్న తరువాత ఇంగ్లాండ్ వార్షిక బహిరంగ సభలు ఒక నూతన ప్రాధాన్యతను సంతరించు కున్నాయి. సంఖ్యా పరంగా కూడ రోజు రోజుకు అభివృద్ధి చెందినవి. ఫలితముగా ఇతర దేశాల వార్షిక సభలలో కూడ అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ విధముగా కాలక్రమేణ పరివర్తనము చెందుచు నేడు ఒక ప్రత్యేక స్థాయిని సంతరించుకున్నాయి. నేడు ఖాదియాన్‌లో జరుగు వార్షిక సభలలో ప్రపంచ అహ్మదీయులు అధిక సంఖ్యలో పాల్గొనుట అనునది అసాధ్యము. అదే విధముగా ఖలీఫా ఉన్న దేశంలోని వార్షిక సభలలో కూడ ప్రపంచ అహ్మదీయులు అధిక సంఖ్యలో పాల్గొనడం అసాధ్యమే అగును. ప్రపంచములో అహ్మదియ్య జమాఅత్ వృద్ధి చెందుచున్న విధానం మరియు అభివృద్ధిని వీక్షించిననచో ప్రతి దేశములో ఆయా దేశ పరిస్థితులకు, జమాఅత్‌లకు అనుగుణంగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిర్వహించినట్లుగా వార్షిక సభలను నిర్వహించుకోవడమే ఉత్తమముగా కనిపిస్తుంది. తమ స్థితిగతులలో మార్పు చేకూర్చుకొనుటకై, తమను తాము సంస్కరించు కొనుటకై సంవత్సరములో ఒక్కసారి అయినా అహ్మదీయులు ఏకం కావలెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచించిరి.

కావున నేడు మీరు ఇక్కడ ఏకమవడంలో గల ఉద్దేశము కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి లక్ష్య సాధనను పూర్తిచేయడం కోసమేనని గుర్తుంచుకోగలరు. ప్రతి సంవత్సరము మీరు ఆ లక్ష్య సాధన కొరకే ఇచట ఏకమవడం జరుగుతుంది. కాని ఈ సంవత్సరము ఇచట జమాఅత్ అహ్మదియ్య స్థిరపడి 50 సంవత్సరములు పూర్తి అయిన ఉత్సాహ వేడుకలో ఏకమైనారు. కొందరికి ఈ విషయంలో అభ్యంతరాలు ఉండవచ్చును. కాని ఏదో ఒక ప్రమాణికాన్ని నిర్ణయించడం కూడ ముఖ్యమే. జమాఅత్ నామముపై రిజిస్ట్రేషన్ చేయించుకున్న తేది నుండి నేటికి 50 సంవత్సరాలు పూర్తి అయినందున మనము ఆ ప్రామాణికమునే లెక్కించుచున్నాము. కాని వాస్తవానికి ప్రథమ అహ్మది 1919లో ఇచటకు వచ్చినట్లుగానే చెప్పుకోవడం జరుగుతుంది. మొత్తానికి ఆ ప్రామాణికం దృష్ట్యా నేడు కెనడా జమాఅత్ 50 వసంతాలు పూర్తి అయిన వేడుకలను నిర్వహించుకొనుచున్నది. ఈ 50 సంవత్సరముల వేడుకను ఆధారము చేసుకొని ఈ సంవత్సర మంతయు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున మరియు ఈ సంవత్సరము నిర్వహించే వార్షిక సభ స్థాయి కూడ పెద్ద ఎత్తులో ఉంటున్నందున వాటిలో తప్పకుండా పాల్గొని ఆయా కార్యక్రమాలను, సభలను విజయవంతం చేయుటకు ఈ దేశ జమాఅత్ అధ్యక్షుల వారు నన్ను ప్రత్యేకంగా అహ్వానించిరి. నేను ముందుగానే తెల్పినట్లు వర్తమాన ఖలీఫా పాల్గొను వార్షిక సభలో అహ్మదీయులు అధిక సంఖ్యలో పాల్గొనుటకు ఉత్సాహం చూపుదురు. ఇందుమూలంగానే ప్రపంచ దేశాల నుండి అధిక సంఖ్యలో అహ్మదీయులు ఈ సభలో పాల్గొనుటకు వచ్చినారు, ఇంకా కూడ వస్తున్నారు.

మొత్తానికి ఇక్కడ నివానముండే అహ్మదీయులు ఈ సంవత్సరమునకు చాలా ప్రాధాన్యతను ఇస్తున్నారు. అహ్మదియ్యత్‌ను స్వీకరించిన పిదప హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన బైఅత్ ప్రతిజ్ఞను కెనడాలో నివసించు అహ్మదీయులందరు నెరవేర్చినప్పుడే అసలు ప్రాధాన్యత సంతరించుకొనును. వారు (అ) మనపై పెంచుకున్న నమ్మకాలను మనము నిజం చేయవలెను. అలా కానిచో 50 సంవత్సరాలు అయినను, అంతకన్న అధిక సంవత్సరాలు అయినను ఏం ప్రయోజనం చేకూరును?.

నేను ముందుగా తెల్పినట్లు పాకిస్తాన్‌లో పరిస్థితులు అనుకూలించ నందున అచటి అహ్మదీయులు అధిక సంఖ్యలో ఇతర దేశాలకు వలస వెళ్ళిరి. మీలో కూడ అధికులు ఆ వలసల కారణంగానే ఇచటికి చేరుకున్నారు. మీరు ధార్మిక స్వాతంత్రము కోసం ఇచటకు వచ్చారు. ఇక్కడి ప్రభుత్వం కూడ మీరు స్వాతంత్రముగా మీ ధర్మాన్ని అనుసరించుటకు అవకాశాన్ని కల్పిస్తూ ఈ దేశ వాసులుగా గుర్తింపు నిచ్చినది. కావున ఇచట నివసించే పాకిస్తాన్ అహ్మదీయులే కాకుండా నేను ధర్మానికి ప్రపంచముపై ప్రాధాన్యతను ఇచ్చెదనని ప్రతిజ్ఞ చేసిన వారందరు ఈ విషయమును గుర్తుంచుకోవాలి.

ఏ లక్ష్య సాధన కోసం మనము వలస వెళ్ళామో ఆ లక్ష్య సాధన కోసం ఎల్లప్పుడు శ్రమించాలి. పాకిస్తాన్‌లో ఏర్పడిన దుర్భర స్థితి వలన తాము ఇచటకు వలస వచ్చామని, అందుకే మనము అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుచూ అతని ఆదేశాలకు అనుగుణంగా జీవితంను కొనసాగించాలనే విషయమును తమ సంతానానికి కూడ తెలియపర్చాలి. అదే విధముగా నేను పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలకు అనుగుణంగా జీవనంను కొనసాగించెదనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన ప్రతిజ్ఞను కూడ పూర్తి చేయుటకు ప్రయత్నించవలెను.

(సేకరణ: ఇజాలే అవ్‌హాం, రూహాని ఖజాయిన్ సంపుటి3, పుట 564)

ఈ కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో సంక్షిప్తంగా ఆ ఆదేశాలన్నింటిని మన ముందు ప్రవేశ పెట్టడం జరిగినది. వాటినన్నింటిని మనము గమనించవలెను. ఎందుకనగా అల్లాహ్ తాలా ఆదేశాలను మరియు అతని ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవచనాలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహివసల్లం

కన్నా ఉత్తమముగా మరెవరు కూడ అర్థం చేసుకోలేదు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం మనకు సూచించిన విధానాన్ని దృష్టి యందుంచుకొన్నచో ధార్మిక ఆదేశాలను, అల్లాహ్ తాలా శాసనాలను మనము మిక్కిలి సులభముగా అవగాహన చేసుకొని తమ ఆలోచనలను మరింత విశాల దృక్పథమును కల్గినవిగా, తమ విశ్వాసమును కూడ దృఢపరచుకోవచ్చును. మన విజ్ఞానం, ఆచరణ దోరణిలో మిక్కిలి పటిష్టత చేకూర్చు విషయములో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం మనకు ఎన్నో మార్గదర్శకాలను సూచించిరి. మన నుండి ప్రతిజ్ఞ తీసుకున్న తరువాత మనలో ఒక మార్పును హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం కోరుకొనిరి. సభల నిర్వాహన కూడ ఆ మార్పునే ఆశిస్తున్నది. కావున ఈ విషయమును అహ్మదీయులందరు తప్పకుండా గుర్తుంచుకోగలరు. కొందరు కేవలం సభలలో పాల్గొనుటకే వచ్చి యున్నను వారు శ్రద్ధతో ఈ విషయాలను ఆలకించడం లేదు. మరి కొందరు ప్రయాణం వలన అలసి ఉండవచ్చును. కొందరికి నిద్ర లేమి వలన కునుకు కూడ వచ్చి యుండవచ్చును. కాని వారందరికి నేను తెల్పునది ఏమనగా ఈ విషయాలను శ్రద్ధగా వినవలెను. ఈ సమయంలో తమ జ్ఞానేంద్రియాలకు పని కల్పించుతు శ్రద్దగా వినవలెను. 30 నిమిషాల సమయం లేదా 40 నిమిషాల సమయమును నిగ్రహించుకొనుట పెద్ద విషయమేమి కాదు. ఈ విషయాలను శ్రద్ధగా విన్నప్పుడే సభలో పాల్గొన్న లక్ష్యం పూర్తి అగును. నేను తెల్పిన విషయాలను, ఇతర ప్రముఖులు తెల్పిన విషయాలను, ఉపన్యాసకుల విషయాలను శ్రద్ధగా విన్నప్పుడే సభ లక్ష్యం పూర్తి అగును. మన విశ్వాసంను పటిష్టము చేయు, మన ఆధ్యాత్మికతను వృద్ధి చేయు ఎన్నో విషయాలు ఇక్కడ తెలుపబడును. కేవలం నినాదాలు చేస్తూ ఆనందమును పొందడమే కాకుండా వాటిని తమ జీవిత భాగములుగా మలచుకోవలెను.

నేను తెల్పినట్లు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం తెల్పిన కొన్ని విషయాలను వారి పదాలలోనే తెలుపదల్చినాను. ఫలితముగా వారి వాక్యములు ప్రత్యక్షముగా మీరు ఆలకించెదరు. మీ హృదయంలో, మేదస్సులో ఆధ్యాత్మిక మార్పు కూడ చోటు చేసుకొనునని నేను ఆశిస్తున్నాను. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి:

" కేవలం బైఅత్‌పై మాత్రమే ఆధారపడకుము. దాని వాస్తవము వరకు చేరనంత వరకు మోక్షము లభించదని గుర్తుంచుకొనుమని నేను అనేక సార్లు జమాఅత్‌కు సూచించాను. పొట్టుపై సంతృప్తి చెందు వ్యక్తి లోపలి ఫలమును పొందలేడు. భక్తుడు స్వయముగా ఆచరించనిచో గురువు సత్కార్యము అతనికి ఎలాంటి ప్రయోజనమును కల్గించదు. వైద్యుడు ఔషదమును ఇచ్చినచో దానిని దూట్లలో పెట్టినచో అది అతనికి ఎలాంటి లాభము కల్గించదు. ఎందుకనగా దానిపై ఆచరించినప్పుడే లాభము కలుగును. లేనిచో నష్టము చేకూరును". మరల ఇట్లనిరి, " కిష్తీయే నూహ్‌ను పదే పదే పఠించండి, దాని కనుగుణముగా తమ జీవితములను మార్చుకొనుము". మరల ఇట్లనిరి, "ఖద్ అఫలహ మన్ జక్కాహ (అశ్శంష్ : 10) అనగా నిష్టాపరతను ఉత్తమ స్థాయికి చేర్చినప్పుడే సఫలీకృతుడగును. వేలాది దొంగలు, వ్యభిచారులు, మద్య బానిసలు, దుష్టులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజపు వారమని ప్రకటించుకొందురు. కాని వారు యదార్థముగా అలాగే ఉన్నారా? లేనే లేరు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను ఆచరించిన వారు మాత్రమే వారి సమాజంనకు చెందిన వారగుదురు".

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 232-233, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

మరొక సందర్భమున బైఅత్ ప్రామాణికమును మరింతగా విస్తరిస్తూ ఇట్లు తెల్పిరి:

"బైఅత్, విశ్వాసమును ప్రకటించు వ్యక్తి నేను పొట్టునా? లేకా ఫలములోని గుజ్జునా అని ఆత్మపరిశీలన చేసుకోవలెను. విశ్వాసుడనని, ప్రేమికుడనని, విధేయుడనని, ప్రతిజ్ఞ చేసానని, నమ్మక బంటునని, శిష్యుడినని, స్వచ్ఛమైన ముసల్మాను అని ప్రకటించుకునే వారంత ఎప్పటి వరకైతే గుజ్జుగా తయారు కారో, అప్పటి వరకు వారు స్వచ్ఛమైన వాగ్దానులు కారు. అంతేగాకా అల్లాహ్ తాలా దృష్టిలో ఫలములోని గుజ్జుకు తప్ప పొట్టుకు ఎలాంటి విలువ లేదని గుర్తుంచుకోగలరు. మరణము ఎప్పుడు ఆవహించునో తెలియదు. కాని అది తప్పక వచ్చునని బాగుగా గుర్తుంచుకొనుము. ప్రకటణలకే పరిమితమై వాటిపైనే ఆనందపడకుము. మానవుడు తనపై అనేక మృత్యువులను ఆవహింప జేసుకోనిదే అది అతనికి లాభధాయకం కాదు. అనేక మార్పులు, విప్లవాల నుండి దాటనిదే మానవత్వ లక్ష్యమును సాధించలేడు".

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 167. ఎడిషన్ 1985 ప్రచురణ లండన్)

ఆ మరణము లేమిటి? ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత నిచ్చుటయే. ప్రపంచ అవరోదములు ఎదురుగా ఉన్నవి. ప్రత్యేకించి ఈ దేశంలో అల్లాహ్ తాలా మార్గము నుండి దూరం చేయు ప్రపంచ వస్తువులు అడుగడుగునా కలవు. వాటి నుండి తమను తాము రక్షించుకోగలరు. మరల వారు ఇట్లు తెల్పిరి:

"నేటి ప్రపంచ పరిస్థితులను గమణించగలరు. నా మరణము, జీవితము సర్వము అల్లాహ్ కొరకే అంకితమని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఆచరణల ద్వారా నిరూపించిరి. లేదా నేడు ముస్లింలు సజీవంగానే ఉన్నారు. నీవు ముసల్మానువా? అని ఎవరినైన ప్రశ్నించినచో అల్ హందు లిల్లాహ్ అని సమాధానం ఇస్తాడు. ఇది ఎవరి కలిమో వారు మాత్రం తమ జీవిత లక్ష్యము దైవంను పొందుటే యుండెను. కాని వీరు మాత్రం గుర్ గుర్ అనే శబ్దం వచ్చునంత వరకు (అనగా ప్రాణం పోవు చివరికి క్షణం వరకు) ప్రపంచము కొరకు జీవిస్తుంటారు, ప్రపంచము కొరకు మరణిస్తుంటారు". మరల ఇట్లనిరి. కేవలం పేరు వలన, నామమాత్ర ముస్లిం జీవనం వలన ఆనందపడడం వివేకవంతుడి లక్షణం కాదు. నీవు ఇస్లాంను స్వీకరించుమని ఒక యూదుడిని ఒక ముసల్మానుడు ప్రశ్నించెను. అందుకు నీవు కేవలం నామము వలన సంతోషించకుము. నేను నా కుమారుడికి ఖాలిద్ అని నామకరణం చేసాను కాని సాయంత్రము నకే అతనిని సమాది చేసి వచ్చానని ఆ యూదుడు సమాధానము నిచ్చెను". ఖాలిద్ అని నామకరణం చేయడం వలన శాశ్వత జీవితం లభించదు. అతని వయుస్సు హెచ్చించ బడలేదు. పైగా సాయంత్రము వరకే ఆ బాలుడు మరణించెను. సమాది కూడ చేయబడెను.

మరల ఇట్లనిరి, "కావున వాస్తవమును సాధించుము. కేవలం నామములపై సంతోషపడకుము. ఎంతో ఘనత గల మహా ప్రవక్త సమాజంలో పరగణించబడి అవిశ్వాసుల వలే జీవితంను గడపడం ఎంత సిగ్గు మాలిన చర్య, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమును తమ జీవితంలో కల్గించుకొని ఇతరులకు నిదర్శముగా నిలువుము".

( మల్ఫూజాత్ సంపుటి 2, పుట 187, ప్రచురణ లండన్, ఎడిషన్ 1985)

ఒకసారి కొందరు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం సన్నిదిలో హాజరై బైఅత్ చేసిరి. బైఅత్ తదనంతరం వారినుద్దేశించి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించిరి. " బైఅత్ చేసిన తదుపరి ఈ వ్యవస్థ సత్యవంతమైనదని నమ్మినచో శుభములు కల్గునని ఆలోచించడం సమంజసం కాదు. సత్కార్యులగుము, నిష్టాపరులగుము. ఈ సమయమును దుఆలతో గడుపుము. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో విశ్వాసముతో పాటు సత్కార్యములను కూడ ప్రస్తావించెను. ఏ కార్యములో రవ్వంత కల్పితము ఉండదో దానినే సత్కార్యము అందురు. మానవుని కర్మలన్నింటిపై ఒక దొంగ కన్నం వేయును. ఆ దొంగ ఎవరు? కల్పితము, కపట సంతోషం. అతను చేసిన కర్మలు అతనిలో గల వివిధ రకాల చెడులు, పాపముల వలన తిరస్కరించబడుతాయి. సత్కార్యములనగా దౌర్జన్యం, కపటం, కల్పితం, గర్వం, మానవ హక్కుల ఉల్లంఘనకు చెందిన ఎలాంటి ఆలోచనలు కూడ కలుగనివి. మానవుడు ఏ విధముగానైతే ప్రళయకాలం నందు సత్కార్యముల వలన రక్షించబడునో అదే విధముగా అతడు ఈ భూలోకమునందు కూడ రక్షించబడును. ఒకవేళ ఏదేని గృహములో ఒక సత్పుర్షుడు ఉన్నను ఆ గృహస్తులందరు రక్షించబడుదురు. ఎప్పటి వరకైతే మీలో సత్కార్యములు అలవర్చుకొనరో అప్పటి వరకు కేవలం స్వీకరించామని ప్రకటించుకొనుటలో ప్రయోజనం చేకూరదు. ఒక వైద్యుడు ఒక మందును వ్రాసి ఇచ్చినచో దాని అర్థం ఆ మందును సేవించడమే. ఒకవేళ అతడు ఆ మందులను సేవించనిచో, ఆ వైద్యుడు రాసిన చిట్టీని కేవలం ఇంట్లో దాచుకున్నచో అతనికి ఏ విధముగా లాభము చేకూరును. నేడు మీరు ప్రాయశ్చిత్తం చేసుకున్నారు. కావున ఇకపై మీరు ఈ ప్రాయశ్చిత్తంతో ఎంత వరకు పవిత్రతను పొందెదరో అల్లాహ్ తాలా చూడదలచుకున్నాడు. నేడు అల్లాహ్ తాలా నిష్టాపరత ఆధారముగా వేరు

చేయదలిచినాడు. అనేకులు దేవున్ని నిందిస్తుంటారు, కాని తమ ఆత్మ పరిశీలన మాత్రం చేసుకోరు. మా నవుని వ్యక్తి గత తప్పిదాలే ఉంటాయి కాని వాస్తవానికి దేవుడు అత్యంత కరుణా మయుడు. పరమ కారుణ్య మూర్తి. మానవుడు తన తప్పిదాల వలనే కష్టాలను కొని తెచ్చుకుంటాడు. తన వ్యక్తిత్వంపై తానే దౌర్జన్యం చేసుకుంటాడు. అల్లాహ్ తాలా ఎవరిపైన దౌర్జన్యం చేయడు. అతడు చాలా దయామయుడు, కరుణ మయుడు. కొందరికి పాపము జరిగినట్లు తెలుస్తుంది, కాని మరికొందరు ఇది కూడ పాపమేనా అనే స్థాయిలో ఉంటారు. వారు పాపములకు అలవాటు పడిపోతారు. అందుకే అల్లాహ్ తాలా ఎల్లప్పుడు ప్రాయశ్చిత్తపు ద్వారమును తెరచి ఉంచినాడు. అందుకే దైవ సన్నిదిలో పాశ్చాత్తాపము చెందుము. ప్రత్యేకించి ఈ దుఆలు చేయు రోజులలో తప్పకుండా పాశ్చాత్తాపము చెందవలెను. సభ పరిసరాలే దుఆతో నిండును. దురూద్‌లు పంపు సమయంలో పశ్చాత్తాపము కూడ చెందుము. మరల ఇట్లనిరి, మానవుడు అన్ని రకాల పాపముల నుండి అవి తెలిసి జరిగినను, తెలువక జరిగినను, రహస్యముగా జరిగినను, బాహ్యముగా జరిగినను, అవి చేతుల ద్వారానైన, లేక కాళ్ళ ద్వారా నైన, లేక కన్నుల ద్వారా నైన, నాలుక ద్వారా నైన, లేక ముక్కు ద్వారా నైన జరిగినను ఎల్లప్పుడు పశ్చాత్తాపము చెందవలెను. నేడు ఆదమ్ అలైహిస్సలాం దుఆను అధికముగా పఠించవలెను. **రబ్బనా జలమ్‌నా అన్‌ఫుసనా వ ఇన్ లం తఘ్ఫిర్‌లనా వతర్‌హమ్‌నా లన కూనన్న మినల్ ఖాసిరీన్** (అల్ ఆరాఫ్: 24) అనగా ఓ మా ప్రభువు! మా ప్రాణములకు మేము అన్యాయము చేసుకుంటిమి, నీవు మమ్ములను క్షమించనిచో, మమ్ము అనుగ్రహించనిచో నిశ్చయముగా మేము నష్టపడిన వారిలో చేరుదుము. మరల ఇట్లనిరి, ఈ దుఆ గతంలోనే ఆమోదించబడినది. అల్లాహ్ తలా నేర్పించిన నాటి నుండి ఈ దుఆ ఆమోదం పొందుతూనే వస్తున్నది. నిర్లక్షముతో జీవితమును గడుపకుము. ఈ దుఆ ఆమోదించబడుటకే నేర్పించడమైనది. కావున చాలా జాగ్రతగా ఈ దుఆను పఠించుము. మరల ఇట్లనిరి, నిర్లక్ష్యముతో జీవితంను గడుపకుము. ఏ వ్యక్తి అయితే నిర్లక్ష్యముతో జీవితం కొనసాగించడో అతడు ఏనాడు పెద్ద పెద్ద ఆపదలలో చిక్కడు. ఏ ఆపద కూడ అకస్మాత్తుగా రాదు. నాకు ఈ దుఆ దైవ వాణి ద్వారా అందినది, రబ్బి కుల్లి షైఇన్ ఖాదిముక, రబ్బి ఫ ఆఫుజ్‌ని, వన్ సుర్‌ని, వర్ హంనీ. ఈ దుఆను అధికముగా పఠించ గలరు.

( మల్ఫూజాత్ సంపుటి4, పుట 274-276, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

ఒకసారి ఒక సమావేశంలో మౌల్వి అబ్దుల్ కరీం గారు ఇట్లు వేడుకొనిరి. హుజూర్ ! పరస్పరం ఐక్యత, ఏకత్వము గురించి కొద్ది సమయం ఉపదేశించగలరు. అందుకు వారు (అ) కొన్ని ఉపదేశములు చేసిరి. వాటిలో కొన్ని విషయాలను నేను మీ ముందు ప్రస్తావించెదను. "నేను రెండు విషయాలను తీసుకొని వచ్చినాను. ఒకటి దైవ ఏకత్వమును అవలంభించుము, రెండవది పరస్పరం ఆప్యాయత అనురాగములను వ్యక్త పర్చుకొనుము. ఇతరులు మంత్ర ముగ్దులగునట్లు తమ ప్రవర్తలను చూపగలరు. మీ నిదర్శనమే అనుచర సమాజంలో కలిగెను. **కుంతుం ఆదాఅన్ ఫ అల్లఫ బైన ఖులూబికుం** ఆప్యాయత ఒక మహిమయని గుర్తుంచుకొనుము. తాను కోరుకొనునదే తన సోదరునికి కోరుకొనునంత వరకు మీరు నా జమాఅత్‌లో పరిగణించబడరు. ద్వేషము దూరమగుట మహ్దీ చిహ్నములలో ఒకటి, ఆ చిహ్నము పూర్తి గావించ బడినదా. లేదా? నా ఉనికి ద్వారా ఒక స్వచ్ఛమైన జమాఅత్ ఏర్పడును. ఇన్షా అల్లాహ్. పరస్పర ద్వేషమునకు గల కారణం, లోభితనం, అహంకారము, గర్వము. తమ మనో భావాలను అదుపు చేసుకోలేని వ్యక్తి ప్రేమా సోదర భావంతో ఉండలేడు. అటువంటి వారు కొన్ని రోజుల అతిథులేనని గుర్తుంచుకోగలరు. ఎవరో ఒకరి వలన నేను నాపై అపఖ్యాతి మూట గట్టించుకోలేను. నా జమాఅత్‌లో చేరి నా అభిష్టము మేరకు నడుచుకోని వ్యక్తి ఎండిపోయిన కొమ్మతో సమానం. దానిని తోట మాలి కొట్టివేయక మరేమి చేయును. ఎండిపోయిన కొమ్మ ఇతర పచ్చని కొమ్మలతో ఉండి నీరు త్రాగును కాని పచ్చగా మారదు. అది మంచి కొమ్మను కూడ వృధా చేయును. తనను తాను చికిత్స చేయించుకోని వ్యక్తి నాతో యుండలేడు.

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 48-49, ఎడిషన్ 1985, లండన్ )

కావున పరస్పరం కోపములను పెంచుకొను వారికి భయపడాల్సిన సమయమిది. ఈ కాలంలో మన సంస్కరణ కొరకు వచ్చిన వ్యకిని మనము విశ్వసించినప్పుడు ఇందుకు మనము ప్రయత్నము కూడ చేయవలసిన అవసరము ఎంతైన గలదు. అతని మాటలను నమ్మవలసిన అవసరం ఉన్నది, వాటిని పాటించవలసిన అవసరము ఉన్నది.

మానవుని గూర్చి, మానవుని ప్రమాణికమును గూర్చి, ఒక విశ్వాసి ఏ విధముగా ఉండాలి అనే విషయమును తెలియపర్చుతూ వారు (అ) మరల ఇట్లు తెల్పిరి. మానవుడు (ఇన్సాన్) అనే పదమును ఉన్సాన్ నుండి తీసుకోవడం జరిగినది. అనగా అతనిలో రెండు రకాల వాస్తవమైన సంబంధములు గలవు. అనగా ఒకటి అల్లాహ్ తాలాతో, మరొకటి మానవ జాతిపట్ల ప్రేమాను రాగము, ఆప్యాయత. ఈ రెండు ప్రేమలు అతనిలో ఏర్పడినప్పుడు అతడు ఇన్సాన్ అనబడును. ఇదే మానవుని అసలైన స్వభావం. ఇదే మానవుని సారాంశము. మానవునిలో రెండు సంబంధములు ఏర్పడటయే ముఖ్య సందేశము. ఒకటి దేవున్ని ప్రేమించడం. రెండవది పరస్పర హక్కులను నెరవేర్చుకొనడం. మరల ఇట్లనిరి, ఆ స్థాయిలోనే మానవుడు సర్వోన్నతుడిగా గుర్తించబడును. ఎప్పటి వరకు ఈ స్థాయిని చేరుకోరో అప్పటి వరకు మానవునికి ఎలాంటి ప్రాధాన్యత లేదు. వేల వాగ్దానాలు చేసిన కూడ అల్లాహ్ తాలా దృష్టిలో, అతని ప్రవక్త దృష్టిలో, అతని దైవదూతల దృష్టిలో ఎలాంటి ప్రాముఖ్యత లేదు".

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 168, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

మరల ఆ విషయంను వివరిస్తూ ఇట్లు తెల్పిరి: అల్లాహ్ తాలా ప్రపంచంలో పనులు, కార్యక్రమాలను, వ్యాపారాలను కొనసాగించుటను నిషేదించలేదు. అసమర్దుని జీవితం జీవించకుమని హెచ్చరిస్తున్నాడు. పనులు చేసుకోగలరు, కాని ప్రపంచ సాధనే లక్ష్యము కాకూడదు. అల్లాహ్ తాలా ప్రీతియే ముఖ్యము కావలెను. ఇదే దృష్టితో ఉండవలెను. ఎక్కడైతే ప్రపంచ సాధన కొరకు ప్రయత్నిస్తున్నారో, అక్కడే ఆధ్యాత్మిక సాధన కొరకు ప్రయత్నించవలెను.

ఈ విషయమునే మరొక చోట ప్రస్తావిస్తూ వారు (అ) ఇట్లు తెల్పిరి; అల్లాహ్ తాలా నేర్పించిన ఈ దుఆ వలన **రబ్బనా ఆతినా ఫిద్దునియా హసనతం వఫిల్ ఆఖిరతి హసనతం** ( అల్ బఖర: 202) ఇందులో కూడ ప్రపంచాన్నే ముందుగా ప్రస్తావించడం జరిగినది. కాని ఏ ప్రపంచము. హసనతుద్దునియా అనగా ప్రళయ కాలం నాడు లాభమును చేకూర్చు ప్రపంచము. ఈ దుఆ ద్వారా స్పష్టముగా తెలియునది ఏమనగా ఒక విశ్వాసికి ప్రపంచ సాధనలోనే ప్రళయ కాలం నాటి ప్రయోజనంను సాధించుకోవాలి. వెంటనే హసనతుద్దునియా యొక్క పదాలలో ప్రపంచ సాధనలో గల శ్రేయస్కరమునంతయు పేర్కొనడం

**ఇహపరలోకములో క్షేమమును యాచించు దుఆ**

హజ్రత్ మూసా అలైహిస్సలాం తమ జాతి కొరకు ఈ దుఆ చేసిరి.

وَاكْتُبْ لَنَا فِي هٰذِهِ الدُّنْيَا حَسَنَةً وَّفِي الْآخِرَةِ إِنَّا هُدْنَا إِلَيْكَ

మా కొరకు ప్రపంచములో కూడ, పరలోకములో కూడ పుణ్యమును వ్రాయుము. నిశ్చయముగా మేము నీ వద్దకు (క్షమాపణ కోరుచు) వచ్చిన వారము.

(అల్ ఆరాఫ్:157)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబీకులు: హైద్రాబదాద్

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

జరిగినది. ఒక ముస్లిం విశ్వాసి వీటన్నింటిని సాధించుకోవాలి. ప్రయోజనం ప్రతిఫలం లభించు విధానాలతో ప్రపంచమును సాధించవలెను, ఇతర మానవులకు నష్టము కల్గించునట్లుగా ఉండకూడదు. తమ తోటి వారికి ఎలాంటి అప్రతిష్ట కలుగ కుండా చూసుకోవలెను. ఇలాంటి ప్రపంచము నిశ్చయముగా ప్రళయ కాలపు శ్రేయస్సును చేకూర్చును.

( మల్ఫూజాత్, సంపుటి 2, పుట 91-92)

ఇలాంటి ప్రపంచమును నీవు సాధించినచో అది నీకు ప్రళయ కాలం నాడు కూడ మేలు చేయును. ఎందుకనగా ఇలాంటి ప్రపంచమును సాధించు వారు అల్లాహ్ తాలా ప్రీతిని, అతని భక్తుల ప్రీతిని, అతని ధర్మము యొక్క ప్రీతిని దృష్టి యందుంచుకొనురు.

మరల వారు ఇట్లు తెల్పిరి: మా బోధనను ఆచరణాత్మకంగా చేసుకొని తన ధైర్యము, ప్రయత్నము మేరకు పాటించువారే మా జమాఅత్‌లో చేరుతారు. కాని కేవలం పేరు పెట్టుకొని ఆ బోధనలను ఆచరించనిచో అల్లాహ్ తాలా ఈ జమాఅత్‌ను ఒక ప్రత్యేక జమాఅత్‌గా తీర్చి దిద్దుతానని వాగ్దానము చేసినాడని గుర్తుంచుకోవాలి. ఏ వ్యక్తి ఆచరణాత్మకంగా జమాఅత్‌లో పాల్గొనడో ఆ వ్యక్తి కేవలం జమాఅత్ నామమును పెట్టుకున్నంత మాత్రమున జమాఅత్ సభ్యుడు కాలేడు. అతను జమాఅత్ నుండి వేరు అగు ఏదో ఒక సమయం అతనిపై తప్పక వచ్చును. కావున సాధ్యమైనంత వరకు తమ ఆచరణలను జమాఅత్ బోధనలకు అనుగుణంగా మార్చుకొనుటకు ప్రయత్నించుము. కర్మలు రెక్కల వంటివి, ఆచరణ లేకుండా మానవుడు ఆధ్యాత్మిక జీవితపు ఎదుగుదల స్థాయిని అధిరోహించలేడు. అంతేగాకా ఆ ఎదుగుదల క్రింద అల్లాహ్ తాలా ఏర్పాటు చేసిన ఉన్నత లక్ష్యాలను సాధించలేడు. పక్షులలో అవగాహన ఉండును. ఒకవేళ వాటితో అవి పని తీసుకోనిచో అవి చేయవలసిన పనిని ఏనాడు చేయలేవు. ఉదా॥ తేనేటిగలలో తేనే ఎలా తీయాలి అనే వివేకం లేనిచో అవి తేనేను తీసుకవచ్చేవే కావు. అదే విధముగా సందేశాలను తీసుకవచ్చే పావురాలు కూడ. అవి తమకు గల వివేకంతో ఎంతో పని చేయవలసి ఉండును. ఎన్నో సుదూర ప్రాంతాలకు వెళ్లవలసి ఉంటుంది. సందేశాలను చేర్చవలసి ఉంటుంది. అదే విధముగా చిలుకలతో ఎన్నో విధాలుగా పనులు తీసుకోవడం జరుగుతుంది. కావున ముందు మానవుడు తన వివేకమునకు అనుగుణంగా నడుచుకోవలెను. ఏ పనినైతే నేను చేపట్టుచున్నానో ఆ పని ద్వారా అల్లాహ్ తాలా ప్రీతి, అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణంగా ఉన్నాయా? లేవా? చూసుకోవాలి. ఇలా పరిశీలించుకున్న తరువాత వివేకంను కల్గిన తరువాత తన హస్తాలతో పనులు చేయవలసి ఉండును. నిర్లక్ష్యము, సోమరి తనమును వీడవలెను. బోధనలు సరి అయినవా? కావా? అని చూసుకోవలెను. కొన్ని సందర్భాలలో బోధనలు సరి అయినవే అయినను, మానవుడు తన మూర్ఖత్వం వలన, అమాయకత్వం వలన దుష్టుల తప్పుడు సూచనల వలన మోసపోయే అవకాశం ఉండును. అందుకే మనస్సులో ఎలాంటి నిర్ణయము లేకుండా పర్యవేక్షించవలెను.

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 439-440, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

నిష్టా పరతను గూర్చి వివరిస్తూ మరల వారు (అ) ఇట్లు తెల్పిరి: నిష్టాపరత మైదానము ఖాళీగా యున్నది. ఖడ్గము లేపడం వీడి నిష్టాపరతను అవలంబించాలనే ఉద్దేశముతోనే మమ్ములను నియమించబడెను. ఒకవేళ మీరు నిష్టాపరతను అవలంబించినచో ప్రపంచమంతయు మీ వెంటే ఉ ండును. కావున నిష్టాపరతను అవలంబించు కొనుము. మద్యాపానము చేసేవారి ధర్మ సంకేతములో ఒకటి, మద్యము ఒక పెద్ద భాగము. నిష్టా పరతతో వారికి ఎలాంటి సంబంధము ఉండదు. వారు సత్కార్యముతో యుద్ధము చేయుచున్నారు. అల్లాహ్ తాలా మన జమాఅత్ వారు దుష్టత్వముతో యుద్ధము చేయువారు అవకాశమును, అదృష్టమును కల్పించుగాకా!, నిష్టా పరత, పవిత్ర మైదానములో అభివృద్ధి చేయవలెను గాకా!. ఇదే పెద్ద సఫలము. దీనిని మించి మరోక వస్తువు లేదు. నేడు ప్రపంచములోని ధర్మములన్నింటిని గమనించినచో అసలు ఉద్దేశమైన నిష్టాపరత లేదని తెలుస్తుంది. ప్రాపంచిక ఆడంభరములను దైవంగా మలుచుకున్నారు. నిజమైన దేవుడు దాగి యున్నాడు. నిజమైన దేవున్ని అవమాన పర్చుచున్నారు. తనను విశ్వసించవలెనని, ప్రపంచీకులు అతనిని గుర్తించవలెనని నేడు దైవం తలచుచున్నాడు. ఎవరైతే ప్రపంచమును దేవునిగా భావిస్తున్నారో వారు నమ్మకస్తులు కాలేరు.

( మల్ఫూజాత్ సంపుటి 4, పుట 357-358, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

మరల ఇట్లనిరి: ఘోరమైన శిక్ష రానున్నది. అది దుష్టినిలో, సత్యవంతునిలో వ్యత్యాసమును చూపును. అతడు మీ హృదయాలలో ఎలాంటి కల్మశం లేనప్పుడు మీకు విజయ దుందుభిని అనుగ్రహించును. ఒకవేళ ఎవరైన నేను ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతను ఇచ్చెదనని వాగ్దానము చేసి ఆ తరువాత తన ఆచరణల ద్వారా తన వాగ్దానపు సత్యతను నిరూపించనిచో దేవునికి అట్టి వ్యక్తి అవసరము ఏమి యుండును. అలా ఒకరు వందల మంది మరణించినను అతనిలో మార్పు కల్గలేదని మేము భావించుకొందుము. సత్యతతో కూడిన, వివేకంతో కూడి హృదయాలకు శక్తినిస్తూ అంధకారములను దూరం చేయు తేజస్సు వారి నుండి దూరం చేయబడినది. అందుకే వారు నాశనమైనారు.

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 71. అనుబంధము. ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

ప్రపంచ మంతయు నేడు ఆందోళన కల్గించే విధముగా నున్నది. గత కొద్ది రోజుల క్రితం ఒక వ్యక్తి ఇట్లనిరి. చాలా వేగంగా ప్రపంచము వినాశనము వైపునకు వెళ్లుచున్నది. అందుకు సమాధానం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన ఒక పంక్తిలో ఇలా తెలుపెను.

అనగా ఇది అగ్నియే అయినను మహిమ గల దేవున్ని ప్రేమించే వారందరు ఆ అగ్ని నుండి రక్షించబడుదురు. (దుర్రే సమీన్).

కావున మనము ముందుగా అల్లాహ్ తాలాతో అనుబంధమును పటిష్టము చేసుకోవలెను. ఎక్కడైతే అల్లాహ్ తాలా హక్కులను నెరవేర్చుచున్నామో అక్కడే అతని దాసుల హక్కులను నెరవేర్చవలెను. అల్లాహ్ తాలా సూచించిన మార్గాల ద్వారా లభించే ప్రయోజనాలను పొందుటకు ప్రయత్నించవలెను. చెడులనుండి తమను తాము రక్షించుకొనుము. అల్లాహ్ తాలా దృష్టిలో మరియు పవిత్ర ఖుర్‌ఆన్ విడమర్చి చెప్పిన చెడుల నుండి కూడ దూరముండుటకు ప్రయత్నము చేయుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించిన తరువాత మనలో వారి సిద్ధాంతాల పట్ల చాలా పటిష్టమైన నమ్మకం కలుగవలెను. ఈ పటిష్టతయే మన విముక్తికి దోహద పడును. ఈ పటిష్టతయే అల్లాహ్ తాలాకు ఆనందమును కల్గించును. అలా కానిచో 50 సంవత్సరాలు అయినను, 75 సంవత్సరాలు అయినను, వంద సంవత్సరాలైనను విప్లవం రానిచో ఎలాంటి ప్రాముఖ్యతను సంతరించుకోదు. ప్రపంచీకులు ఈ విషయాలపై సంతోషమును వెల్లడించెదరు. కాని ఆధ్యాత్మిక వ్యక్తులు వెల్లడించలేరు. ఒకవేళ సంతోషంను వ్యక్త పర్చదలచినచో మనము దేవుని ఆదేశాలను అనుసరించుటలో అభివృద్ధి చెందామని, రాబోయే రోజులలో ఇంకా అధికముగా అభివృద్ధి చెందాలని కోరుకోవడం కూడ అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపుకోవడమే అగును. ఇది సమంజసమే. కాని మన అడుగులు సత్కార్యములో వృద్ధి చెందుటకు బదులు నిలిచినచో లేదా వెనుదిరిగినచో ఇది చాలా బాధకరమైన విషయమగును. అందువలనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆదేశాలను దృష్టి యందుంచుకొని అల్లాహ్ తాలా అతని ప్రవక్త ఆదేశాలకు అనుగుణంగా ఆచరించవలసిన అవసరము ఎంతైనా గలదు. ఎల్లప్పుడూ తనను తాను పరిశీలించు కోవలెను. ఇచట 75 సంవత్సరాలు పూర్తి అయిన రోజున మనము నిజముగా ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చామని కేవలం వాగ్దానము ప్రకారమే కాకుండా ఆచరణాత్మకంగా కూడ చూపుతూ అభివృద్ధి చెందిన వారమగుదుము గాకా! అల్లాహ్ తాలా మనందరికి ఈ అవకాశమును కల్పించును గాకా!.

నేను ముందే తెల్పినట్లు సభ నిర్వహించబడుచున్న ఈ మూడు రోజులు దుఆలు అధికముగా చేయగలరు. సభ ఉద్దేశమును తెలియజేసే కార్యక్రమాలలో తప్పకుండా పాల్గొనవలెను. అల్లాహ్ తాలా అందరికి అవకాశమును కల్పించును గాకా!. (ఆమీన్) ❁❁❁

---

**మౌల్వీ ముహమ్మద్ రంజాన్ మరియు అస్మా రంజాన్ దంపతులకు అల్లాహ్ తాలా సెప్టెంబర్ ఒకటి, 2016 వ తేదిన రెండవ కుమారైను ప్రసాదించెను. ప్రస్తుతం అల్లాహ్ తాలా తన అనుగ్రహంతో తల్లి కూతురు ఇరువురు ఆరోగ్యముగానే ఉన్నారు. (అల్ హందులిల్లాహ్)**

**ఈ చిన్నారిని వక్ఫే నౌలో స్వీకరిస్తూ హుజూర్ గారు స్వాలిహ్ రంజాన్ అని నామకరణం చేసిరి, ఈ చిన్నారికి వారి తల్లిదండ్రుల ఆశయములను, జమాఅత్‌కు సేవలందించు అవకాశమును అల్లాహ్ తాలా కల్పించాలని పాఠకులందరు దుఆ చేయగలరు.**

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 10 NOV 2016 Issue No.36

MANAGER
NAWAB AHMAD
Tel : (+91)-1872-224757
Mobile. : (+91) 94170-20616
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

# ప్రపంచ శాంతి - ఇస్లాం

**సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఉపన్యాసములను అనుసరించి, (2 భాగం)**

الخلق عيال الله فاحب الخلق الى الله من احسن الى عياله
**(బేఖహీ ఫీ షుబిల్ ఈమాన్)**

అనగా ప్రాణులందరు దేవుని కుటుంబమే. అతని ప్రాణులలోని ఎవడు అతని కుటుంబముతో మంచిగా వ్యవహరించునో అతడే అతిప్రియుడు. అందుకే అహ్మదియ్య సంఘపు నినాదమిట్లు గలదు.

## "LOVE FOR ALL HATRED FOR NONE"

అనగా "ప్రేమించు అందరిని, ద్వేషించకు ఎవ్వరిని"

అహ్మదియ్య సంఘ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం తమ పుస్తకము 'సిరాజె మునీర్'లోని 28వ పుటలో ఇట్లనిరి.

> "మానవులందరికి సహాయము చేయుమనునది మా సిద్ధాంతము. ఒక పొరుగువాడైన హిందువు గృహమును ఆహుతగుచు చూచి అగ్నిని చల్లార్చుటలో అతనికి సహాయము చేయుటకు లేవని వ్యక్తి నా వాడు కాదని నేను నిజముగాచెప్పుచున్నాను. ఒక క్రైస్తవున్ని మరొకడు హతమార్చుచుండగా నా అనుచరులలో ఎవడైనా చూసి అతన్ని విడిపించుటకు సహకరించనిచో అతను నావాడు కాదని నేను చెప్పునదే సబబే. ...... నాకు ఏ జాతితో శత్రుత్వము లేదని నేను నిజముగా చెప్పుచున్నాను. కాని సాధ్యమైనంత వరకు వారి విశ్వాసముల సవరణను ఆశింతును. ఎవడైనా దూషించినచో మేము ఏదేని న్యాయస్థానములో కాక దైవాస్థానములో ఫిర్యాదు చేయుదుము. వాస్తవానికి మానవ జాతి సహాయము మా హక్కు".

గౌ|| శ్రోతలారా! మనము పరస్పరము ఒకరు మరొకరి మత స్థాపకులు, గురువులను, గౌరవించనంత వరకు అసూయ దూరమై, ఈ సానుభూతి ఉత్తేజము, భావము ఏర్పడదు. దేవుడు తమ తమ కాలములో ప్రపంచ మార్గదర్శనము, సంస్కరణ నిమిత్తం పంపిన ప్రవక్తలందరు నిజమైన దైవ సంస్కర్తలు, మత గురువులని మన విశ్వాసము కానంత వరకు హృదయములలో స్వచ్ఛత, ప్రేమ, అనురాగము ఏర్పడదు. ఒకరి మత స్థాపికున్ని, గురువును మరొకడు అసత్యుడు, మోసగాడని నమ్మినప్పుడు ఆ మతస్తులను ఎలా సచ్చీలురని నమ్మును. ఇక్కడి నుండే ద్వేషము, ఈర్ష్య, కోపపు విత్తనము పెరుగుచు అసూయ, శత్రుత్వపు పెద్ద వృక్షమగును. దానిని బాహ్యముగా కోసివేసినను దాని వేర్లు పాతాలము వరకుండును. ఈ అసూయను వేర్లతో సహా పెకిలి వేయుటకు ప్రతి జాతి గురువులను గౌరవించవలెనను గొప్ప నియమమును ఇస్లాం సూచించెను. ఎందుకనగా وَلِكُلِّ قَوۡمٍ هَادٍ (అర్రాద్:8) అనగా ప్రతి జాతి వైపు దైవదూత, మార్గదర్శకుడు వచ్చెను. మరల ఇట్లనెను. وَاِنۡ مِّنۡ اُمَّةٍ اِلَّا خَلَا فِيۡهَا نَذِيۡرٌ (అల్‌ఫాతిర్:25) అనగా ప్రపంచములోని ప్రతి జాతిలో దేవుని ఋషులు, అవతారులు, సందేశహరులు వచ్చియున్నారు. ఈ స్వర్ణమయ సిద్ధాంత ఫలితమేమనగా ఇస్లాం నిజమైన అనుచరుడు ప్రపంచములోని ప్రతి జాతి గురువును, అవతారున్ని గౌరవించుట తన విశ్వాసములోని ఒక భాగముగా భావించును. ఇందుకే అహ్మదీ ముస్లిములమైన మనము హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం అయినను మహాత్మ బుద్ధుడైనను, శ్రీ రామచంద్రుడైనను, శ్రీ కృష్ణుడైనను లేదా హజ్రత్ బాబా గురు నానక్ రహ్మహుల్లాహ్ అయినను అందరిని దైవ పురుషులని సహృదయముతో విశ్వసింతుము. ఒకరిని సంతోషపెట్టుటకు లేదా సన్నిహితము కొరకు కాదు. ఈ నియమమును మేము విశ్వాసలములో భాగముగా భావింతుము. నేటి కాలములో జాతులన్ని ఈ స్వర్ణమయ నియమమును ఆచరించినచో పీడనము, అశాంతి వాతావరణములో తక్షణమే మానవ జాతికి శాంతి, మోక్ష మార్గ దినము గా నిశ్చయముగా గొప్ప విప్లవము ఏర్పడును.

ధార్మికముగా శాంతికి సంబంధించిన మరో ముఖ్య విషయము ఇస్లాం ఇట్లు తెలుపును. ధార్మికులలో గల సంయుక్త విషయములను పరస్పర సంతోష సంబంధములను ఏర్పరచుకొనుటకు పునాదిగా చేసుకొనవలెను. మరల ఇట్లనెను.

يَا أَهلَ الْكِتَابِ تَعَالَوْا إِلَى كَلِمَةٍ سَوَاءٍ بَيْنَنَا وَبَيْنَكُمْ أَلَّا نَعْبُدَ إِلَّا اللهَ وَلَا نُشْرِكَ بِهِ شَيْئًا
**(ఆలె ఇమ్రాన్:65)**

అనగా "నీవిట్లనుము. ఓ గ్రంధము పొందిన ప్రజలారా! మీకును మాకును సమానముగా వర్తింపు కట్టుబాటు చేసి కొందుము రమ్ము. మనము అల్లాహ్‌ను తప్ప మరెవరిని ఆరాధింపము. దేనిని కూడ అతనికి భాగస్వామిగా జత చేయము."

సంపూర్ణ దైవ ఏకత్వమే శాంతికి పునాది. సోదరభావము, సమానతలు దైవ ఏకత్వముతో ఏర్పడును. ఒక్క తండ్రి కుమారులలో విభేదమున్నను సత్య వంశమను విషయములో జగడమాడరు. ఈ నియమము ప్రకారమే ఇస్లాం స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం నజ్రాన్ ప్రాంత క్రైస్తవులను అతిథులుగా తమ పవిత్ర మస్జిద్, మస్జిద్ నబ్వీలో బస చేయించిరి. ప్రార్థన సమయము సమీపించినప్పుడు ఈ మస్జిద్ ఏకదైవారాధన కొరకు నిర్మించబడినది, కనుక మీ పద్ధతి ప్రకారము మీరు ప్రార్థన చేసుకోవచ్చునని వారు అనుమతించిరి. ఈ నియమము ప్రకారమే ప్రపంచములో మేమెక్కడ మస్జిద్ నిర్మించినా మస్జిద్ దైవ గృహము, ఏక దైవారాధన చేయు ప్రతి ఒక్కరి కొరకు దీని తలుపులు తెరిచియున్నవని మేము ప్రకటింతుము. ఈ అభిప్రాయము మేరకే ఇతర ధర్మములలో శాంతి సాప్థపనకు బోధనలు గలవు. ఆయా విషయములలో ఎప్పుడు పిలిచినా అహ్మదియ్య సంఘము వారితో సహకరించుటకు సిద్ధముగా నున్నది.

మన ప్రస్తుత ఇమామ్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా శాంతి స్థాపన గురించి పోప్ బేనీ డిక్ట్‌కు వ్రాసిన ఉత్తరములో ఇదే విషయమును తెలిపిరి. "అహ్మదియ్య ముస్లిం సంఘము కేవలం నిజమైన ఇస్లాం బోధనను ఆచరించును. దైవ సంతృప్తి కొరకు మాత్రమే పని చేయును. ఏదేని చర్చి లేదా ప్రార్థనా మందిరమును రక్షించవలసి వచ్చినచో వారు మమ్ములను తమ వెంట పొందెదరు".

**(బదర్ ఖియామె అమన్ సంచిక పుట 46)**


గౌ|| పాఠకులారా! యూరోపియన్ పార్లమెంటులో హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా తమ ప్రత్యేక ప్రసంగములో ఇట్లనిరి. "మరో ముఖ్యమైన నియమమును ఇస్లాం బోధించును. ఎవడు కూడ ఏ రీతిలోనైనను గర్వము, అహంభావ భావములను వ్యక్తము కానివ్వకూడదు". సర్వ జాతులు, వంశములు సమానమే, ఎటువంటి తేడాలు లేకుండా అసూయను వీడి సమాన హక్కులు స్థాపించవలెను. ఇంకా స్పష్టముగా ఈ ప్రకటన చేసెను.

يَا أَهلَ الْكِتَابِ تَعَالَوْا إِلَى كَلِمَةٍ سَوَاءٍ بَيْنَنَا وَبَيْنَكُمْ أَلَّا نَعْبُدَ إِلَّا اللهَ وَلَا نُشْرِكَ بِهِ شَيْئًا
**(అల్‌హుజరాత్:14)**

అనగా మానవులలో కనిపించుచున్న వివిధ జాతులు, వంశములు మీలో పరస్పరము గుర్తు పట్టుటకే విభజించనైనది. నిస్సందేహముగా అల్లాహ్ దృష్టిలో మీలో నుండి అందరి కంటే ఎక్కువ నిష్ఠాపరుడే అందరి కంటే ఎక్కువ గౌరవనీయుడు. ఇస్లాం స్థాపకులు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

"ఓ ప్రజలారా! మీ పోషకుడు ఒక్కడే, మీ తండ్రి కూడ ఒక్కడే యుండెనని గుర్తుంచుకొనుము. అరబ్బులకు అరబ్బేతరులపై, అరబ్బేతరులకు అరబ్బులపై ఎలాంటి ప్రాధాన్యత లేదని మరల గుర్తుంచుకొనుము. తెల్లవారికి నల్లవారిపై ఎలాంటి ప్రాధాన్యత లేదు. అటులనే నల్లవారికి తెల్లవారిపై ఎలాంటి ప్రాధాన్యత లేదు. కాని ప్రతి ఒక్కరు తన స్వంత విశిష్టత కలిగి ఇతరులకంటే ముందుకు వెల్లవచ్చును". (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్)

**(రాబోవు సంచికలో)**




Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz